www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల : 5.00

Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి :2 | సంచిక : 24 | సోమవారం | 8 జులై 2024




రెండో టీ20లో
భారత్ ఘన విజయం

6 లో..



## మణికొండ డ్రగ్స్ కేసు..

2 లో..

**పట్టుబడిన వారిలో ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు**

## ఈ నెల 12 వరకు భారీ వర్షాలు

**వాతావరణశాఖ.. ఎల్లో అలెర్ట్ జారీ..!**

2 లో..



### అశ్వారావుపేట ఎస్సై

## శ్రీరాములు శ్రీను మృతి

హైదరాబాద్, ప్రజానావ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీను మృతి చెందారు. ఆయన గత ఆదివారం మహబూబాబాద్‌లో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. అప్పటి నుంచి హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే పరిస్థితి విషమించడంతో ఆదివారం తెల్లవారుజామున

మిగతా 2 లో





## ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజంలో మార్పు

**జగన్నాథ రథయాత్రను ఆయన ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్, ప్రజానావ : తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అందరిదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ స్టేడియం వద్ద ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగన్నాథ రథయాత్రను ఆయన ప్రారంభించారు. అనంతరం స్వామి వారికి హారతి ఇచ్చి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. "సర్వమతాలకు ప్రాధాన్యం ఇస్తాం. అన్ని మతాలకు చెందిన భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించడం మా బాధ్యత. రాష్ట్రం శాంతి సౌఖ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ఈ యాత్ర ద్వారా భగవంతుడిని కోరుకుంటున్నా. మానవ సేవే మాధవ సేవ అనే సూక్తితో మా ప్రభుత్వం పని చేస్తుంది. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజంలో మార్పు వస్తుంది" అని రేవంత్‌రెడ్డి అన్నారు.



## గోల్కొండలో ఆషాఢం బోనాల సందడి

హైదరాబాద్: గోల్కొండలోని జగదాంబికా అమ్మవారి ఆలయం వద్ద బోనాల సందడి నెలకొంది. మహిళలు పెద్దఎత్తున బోనాలతో అక్కడికి చేరుకున్నారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటున్నారు. డప్పు చప్పుళ్లు, తీన్మార్ దరువులతో ఆ ప్రాంతమంతా మార్మోగుతోంది. పోతరాజుల వీరంగాలు, శివసత్తుల ఆటలతో జాతర శోభ సంతరించుకుంది. దశాబ్ది బోనాల వేడుకల పేరుతో ఈ సారి ప్రభుత్వం బోనాలను మరింత శోభాయమానంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. రూ.20 కోట్ల నిధులను కేటాయించింది. గోల్కొండ జగదాంబిక అమ్మవారికి నేటి నుంచి ఆషాఢమాసం మొత్తం గురు, ఆదివారాల్లో బోనాలను నిర్వహించనున్నారు. అమ్మవారికి మొత్తం 9 వారాలు... 9 పూజలు ప్రత్యేకంగా చేస్తారు. నేడు తొలిపూజ కావడంతో ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు లంగర్ హౌస్ నుంచి ఊరేగింపుగా వెళ్లి... చోటాబజార్‌లోని పూజారి ఇంట్లో ఉన్న అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. అనంతరం బంజారా దర్వాజ వైపు నుంచి నజర్ బోనంతో అమ్మవారి ఊరేగింపు గోల్కొండ కోటకు చేరుకుంటుంది. ఆలయంలో అమ్మవారి ఘటాలను ఉంచిన తరువాత భక్తులు బోనాలు ఎక్కిస్తారు. నేటి నుంచి ఆగస్టు 4 వరకు గోల్కొండలో బోనాల ఉత్సవాలు కొనసాగనున్నాయి.



## నేత్రపర్వంగా పూరీ జగన్నాథుడ రథయాత్ర..

2 లో..

- రేపు గుండిచా ఆలయానికి జగన్నాథుడు
- రథయాత్రలో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## ఏపీ, తెలంగాణ నాకు రెండు కళ్లు

- తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తాం..
- సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, ప్రజానావ : ఏపీలో విజయానికి తెలంగాణ తెదేపా శ్రేణులు పరోక్షంగా కృషి చేశారని ఆ పార్టీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. తెలంగాణ గడ్డపై తెదేపాకు పునర్ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీ, తెలంగాణ తనకు రెండు కళ్లు అని వ్యాఖ్యానించారు. నాలుగోసారి సీఎంగా బాధ్యతలు

మిగతా 2 లో



## విద్యా వ్యవస్థపై ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం..

**సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి హరీశ్‌రావు బహిరంగ లేఖ**

2 లో..



## ఏపీ, తెలంగాణ
# నాకు రెండు కళ్లు

(మొదటిపేజీ తరువాయి)
స్వీకరించిన అనంతరం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌కు చంద్రబాబు తొలిసారి వచ్చారు. కార్యకర్తలు, నేతలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. "ఆత్మీయులను కలిసి అభినందనలు తెలియజేయాలని వచ్చాను. మీ అభిమానం చూస్తుంటే నాకు ఉత్సాహం వస్తుంది. ఏపీలో విజయానికి తెలంగాణ తెదేపా శ్రేణులు పరోక్షంగా కృషి చేశారు. వారందరికీ ధన్యవాదాలు. ఎన్టీఆర్ అనేక పరిపాలనా సంస్కరణలు తీసుకొచ్చారు. సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఆయన. తెలంగాణలో అధికారంలో లేకున్నా కార్యకర్తలు పార్టీ వదల్లేదు. పార్టీ నుంచి నాయకులు తప్ప కార్యకర్తలు వెళ్లలేదు. తెలుగుజాతి ఉన్నంతవరకు తెదేపా జెండా రెపరెపలాడుతుంది. సంక్షోభాన్ని అవకాశంగా మలచుకుని మళ్లీ అధికారంలోకి వచ్చాం. నన్ను జైల్లో పెట్టినపుడు తెదేపా శ్రేణులు చూపించిన చొరవ మరువలేను. ప్రపంచంలోని చాలా దేశాల్లో నా అరెస్టుకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. ఆ సమయంలో గచ్చిబౌలిలో నిర్వహించిన సభను నేను మరిచిపోలేను. హైదరాబాద్‌లో నాకు మద్దతుగా నిర్వహించిన ఆందోళనలను టీవీలో చూసి గర్వపడ్డా. నాలెడ్జి ఎకానమీకి తెదేపా హయాంలో నాంది పలికాం. నా తర్వాత కాంగ్రెస్, భారాస అభివృద్ధిని కొనసాగించాయి. విభజన సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకున్నాను. దాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్వాగతించారు. ఆయనకు మరోసారి కృతజ్ఞతలు. తెలుగు రాష్ట్రాల మధ్య ఐకమత్యం ఉండాల్సిన అవసరముంది. తెలుగు భాష, జాతి ప్రయోజనాలను పరిరక్షించుకోవాలి. ఏపీ, తెలంగాణ అభివృద్ధే తెదేపా ధ్యేయం. ఇరు రాష్ట్రాల మధ్య వివాదం ఉంటే నష్టాలే ఎక్కువ. ఇచ్చిపుచ్చుకునే ధోరణితోనే సమస్యలు పరిష్కారమవుతాయి. తెలంగాణలో కాంగ్రెస్, ఏపీలో ఎన్డీయే ప్రభుత్వాలు ఉన్నాయి. సిద్ధాంతపరంగా ఆలోచనలు వేరుగా ఉన్నప్పటికీ తెలుగుజాతి ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తాం. 2019 తర్వాత ఏపీలో విధ్వంస ప్రభుత్వం వచ్చింది. విభజన కంటే వైకాపా పాలనతో జరిగిన నష్టమే ఎక్కువ. యువగళం, నిజం గెలవాలి కార్యక్రమాలు ప్రాచుర్యం పొందాయి. ఎన్నికల్లో ఓటు వేసేందుకు హైదరాబాద్ నుంచి 70 రైళ్లలో ప్రజలు తరలివచ్చారు. రూ.లక్షలు ఖర్చు పెట్టుకుని ఎన్ఆర్ఐలు వచ్చారు. అందరూ ఓటు వేయడంతో ఏపీ ఎన్నికల్లో సునామీ వచ్చింది. గతంలో ఏపీలో ఉన్న భూతాన్ని చూ సి కంపెనీలు రాలేదు. రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు కృషి చేస్తా" అని చంద్రబాబు తెలిపారు.

# ఈ నెల 12 వరకు భారీ వర్షాలు

### వాతావరణశాఖ.. ఎల్లో అలెర్ట్ జారీ..!



**హైదరాబాద్, ప్రజానావ :** తెలంగాణలో ఆదివారం నుంచి ఈ నెల 12 వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని పేర్కొంది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు కొత్తగూడెం, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలుపడుతాయని.. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలుపడే సూచలున్నాయని పేర్కొంది. ఈ నెల 12 వరకు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలుపడే సూచనలు ఉన్నాయని వివరించింది. దాంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## అశ్వారావుపేట
# ఎస్సై శ్రీరాములు శ్రీను మృతి

(మొదటిపేజీ తరువాయి)
చనిపోయారు. తోటి సిబ్బంది వేధింపులతోనే ఆత్మహత్యాయత్నం చేశానని శ్రీనివాస్ వెల్లడించిన విషయం తెలిసిందే. దీంతో ఆయన సతీమణి కృష్ణవేణి ఇచ్చిన ఫిర్యాదుతో సీఐ జితేందర్‌రెడ్డి, పోలీసు కానిస్టేబుళ్లు సన్యాసినాయుడు, సుభాని, శేఖర్, శివనాగరాజుపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేశారు. మృతుడికి ఏడేళ్ల వయసున్న కుమార్తె, ఐదేళ్ల వయసున్న కుమారుడు ఉన్నారు. అశ్వారావుపేట పోలీస్ సేషన్ పక్కనే ఉన్న క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న ఎస్సై శ్రీను జూన్ 30న ఉదయం 8.30 గంటలకు మఫ్టీలో స్టేషన్‌కు వచ్చారు. సోమవారం నుంచి కొత్త చట్టాలు అమల్లోకి వస్తున్నాయని, అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచనలు చేశారు. అదే సమయంలో ప్రైవేట్ కారు రావడంతో డ్రైవర్‌ను దింపిన ఎస్సై.. ఇప్పుడే వస్తానంటూ కారు డ్రైవ్ చేసుకుంటూ వెళ్లిపోయారు. మధ్యాహ్నం తరువాత సిబ్బంది ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ రావడంతో సీఐ జితేందర్‌రెడ్డికి సమాచారం అందించారు. ఆయన వెంటనే ఎస్సై ఫోన్ లోకేషన్‌ను ట్రాక్ చేయగా మధ్యాహ్నం 1.30 గంటల తర్వాత మండలంలోని తిరుమలకుంట అటవీ ప్రాంతంలో స్విచ్ఛాఫ్ అయినట్టు గుర్తించారు. కానీ రాత్రి 10:45 గంటల వరకు ఆచూకీ లభ్యం లభించలేదు. ఇంతలో మహబూబాబాద్ జిల్లా కేంద్రం శివారులో పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించినట్టు గుర్తించారు.

# నేత్రపర్వంగా పూరీ జగన్నాథుడి రథయాత్ర

- రేపు గుండిచా ఆలయానికి జగన్నాథుడు
- రథయాత్రలో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**పూరీ, ప్రజానావ :** పూరీలో జగన్నాథుడి రథయాత్ర తొలిరోజు శోభాయమానంగా జరిగింది. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన లక్షలాది మంది భక్తుల జయజయ ధ్వానాల మధ్య రథయాత్ర వైభవంగా ప్రారంభమైంది. గుండిచా దేవి ఆలయానికి సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రతో కలిసి జగన్నాథుడు బయలుదేరాడు. ఈ సందర్భంగా జై జగన్నాథ్, హరిబోల్ నామస్మరణతో పూరీ వీధులన్నీ మార్మోగాయి. దాదాపు 53 సంవత్సరాల తర్వాత జగన్నాథుడి రథయాత్ర రెండురోజుల పాటు కొనసాగుతున్నది. ఆదివారం తెల్లవారుజామున రత్నసింహాసనంపై చతుర్ధామూర్తులు కొలువుదీరారు. అనంతరం జగన్నాథుడిని అలంకరించారు. మంగళహారతి, మైలం, అబకాశ, తిలకధారణ, గోపాల వల్లభ సేవల తర్వాత 10 గంటలకు నేత్రోత్సవం కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటలకు పూరీ రాజు గజపతి దివ్యసింగ్‌దేవ్ రథాలపై చెరాపహరా చేశారు. సాయంత్రం 4 గంటలకు సారథులు, అశ్వాలు అమర్చి తాళ్లు కట్టి 5 గంటలకు బలభద్రుని తాళధ్వజ రథం లాగారు. ఆ తర్వాత సుభద్రా దేవి దర్పదళన్ రథం, అనంతరం జగన్నాథుడి నందిఘోష్ రథం గుండిచా ఆలయానికి బయలుదేరింది. తొలిరోజు సూర్యాస్తమయం కావడంతో యాత్ర ముగిసింది. మళ్లీ సోమవారం ఉదయం 9 గంటలకు రథయాత్ర మొదలవుతుంది. ఇక రథయాత్రకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరయ్యారు. రాష్ట్రపతి రథయాత్రకు హాజరవ్వడం ఇదే తొలిసారి. గతంలో ఎవరూ హాజరుకాలేదు. ఉత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి.. ఒడిశా గవర్నర్ రఘుబర్‌దాస్‌తో కలిసి సుభద్రాదేవి రథం లాగారు. ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాంఝి, పలువురు కేంద్ర, రాష్ట్రమంత్రులు రథోత్సవంలో పాల్గొన్నారు. అయితే, స్వామివారి నవయవ్వన దర్శనం, నేత్రోత్సవం, రథయాత్ర ఒకే రోజురావడంతో రథయాత్రను మధ్యలోనే నిలిపివేశారు. సోమవారం మళ్లీ రథయాత్ర మొదలుకానున్నది. రథయాత్ర సోమవారం గుండిచా ఆలయానికి చేరుతుంది. కొన్ని కారణాలతో ఆలస్యమైతే రథం మంగళవారం ఆలయానికి చేరుకుంటుంది. జగన్నాథుడు, బలరాముడు, సుభద్రల రథాలు గుండిచా ఆలయంలోనే ఉంటాయి. అక్కడ అనేక రకాల వంటకాలు తయారు చేసి నివేదిస్తారు. శతాబ్దాలుగా ఈ సంప్రదాయం నేటికీ కొనసాగుతున్నది.

# విద్యా వ్యవస్థపై ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం

## సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి హరీశ్‌రావు బహిరంగ లేఖ



**హైదరాబాద్, ప్రజానావ :** తెలంగాణ ఏర్పాటయ్యాక సీఎంగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ ప్రభుత్వ విద్యావ్యవస్థను పటిష్టం చేయడానికి అనేక చర్యలు తీసుకున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థపై తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని మండిపడ్డారు. అరకొర వసతులు, టీచర్ల కొరత, పాఠ్యపుస్తకాల కొరత, దుస్తుల కొరత, తాగునీటి కొరత, వేతనాల చెల్లింపు ఆలస్యం తదితర సమస్యలు తెలంగాణ విద్యావ్యవస్థను పట్టిపీడిస్తున్నాయని విమర్శించారు. విద్యాశాఖ నిర్వర్తిస్తున్న మీరు, రాజకీయ అంశాలకు మాత్రమే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు తప్పా.. ప్రజా సమస్యలను పరిష్కరించడంపై ఏమాత్రం దృష్టి సారించడం లేదన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడునెలల సమయంలో కొత్తగా చేసిందేమీ లేకుండా పోయిందన్నారు. గత ప్రభుత్వం చేస్తున్నవి కొనసాగించడంలోనూ ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ పాలన టీచర్లకు, విద్యార్థులకు, ప్రభుత్వ పాఠశాలలకు శాపంగా మారిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం 'మన ఊరు- మన బడి' అనే మహోన్నత కార్యక్రమాన్ని ప్రారంభిస్తే, దాన్ని కొనసాగించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. పాఠశాలలో విద్యార్థులకు సన్నబియ్యానికి బదులు ముక్కిన బియ్యంతో భోజనం పెడుతున్నారని.. విద్యార్థుల పౌష్టికాహారం కోసం అందించే కోడి గుడ్ల బిల్లులు సైతం చెల్లించని పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు. రెండు జతల స్కూల్ యూనిఫామ్ ఇవ్వకుండా ఒకే జత బట్టలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటున్నది ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. ఒక్క విద్యార్థి కూడా ఆకలితో అలమటించవద్దనే మనవతా దృక్పథంతో గత ప్రభుత్వం 27వేల పాఠశాలల్లో ప్రారంభించిన 'సీఎం బ్రేక్ ఫాస్ట్' కార్యక్రమాన్ని సైతం కాంగ్రెస్ ప్రభుత్వం అటకెక్కించింది, మరోవైపు సకాలంలో వేతనాలు అందక సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. పారిశుధ్య నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో పాఠశాలల్లో దోమలు, ఈగలు ముసురుతున్నాయి. ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయకపోవడంతో సిలబస్ ప్రకారం, పాఠ్యాంశాలు పూర్తి కావడం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. కరెంట్ బిల్లులు చెల్లించకపోవడంతో అంధకారం అలుముకుంటున్నది. పాఠశాల విద్యావ్యవస్థను ఇన్ని సమస్యలను చుట్టుముట్టినా మీ ప్రభుత్వానికి చీమకుట్టిన ట్లైనా లేకపోవడం బాధాకరమన్నారు. భావిభారత పౌరులను తయారుచేసే పాఠశాలల నిర్వహణను గాలికి వదిలేయడం విద్యాభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధి లేమికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా స్పందించి తక్షణమే పాఠశాల విద్యను గాడిన పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# మణికొండ డ్రగ్స్ కేసు

## పట్టుబడిన వారిలో ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు



**హైదరాబాద్, ప్రజానావ :** మణికొండలోని కేవ్ పబ్‌లో టీజీ న్యాబ్ అధికారులు, రాయదుర్గం ఎస్వోటీ పోలీసులు సోదాలు నిర్వహించి 55 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు వివరాలను మాదాపూర్ డీసీపీ వినిత్ మీడియా సమావేశంలో వెల్లడించారు. కేవ్ పబ్‌లో పట్టుబడిన వారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తే డీజే నిర్వాహకుడు ఆయూబ్‌తో పాటు మరో 24 మంది డ్రగ్స్, గంజాయి తీసుకున్నట్టు తేలిందన్నారు. మత్తు పదార్థాలు తీసుకున్నవారిలో ఎక్కువ మంది విద్యార్థులు, ఐటీ ఉద్యోగులు ఉన్నారని వివరించారు. "పబ్‌లో ఎలక్ట్రానిక్ మ్యూజిక్ పార్టీ ఏర్పాటు చేసి డ్రగ్స్ సేకరించినట్టు గుర్తించాం. 25 మంది పైనా ఎన్‌డీపీఎస్ సెక్షన్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశాం. బయట డ్రగ్స్ తీసుకొనే పబ్‌లోకి వచ్చారని విచారణలో తేలింది. సామాజిక మాధ్యమాల్లో ఎలక్ట్రానిక్ మ్యూజిక్ పార్టీ ఏర్పాటు చేశామని ప్రచారం చేశారు. పక్కా సమాచారం రావడంతో తెలంగాణ నార్కోటిక్, సైబరాబాద్, ఎస్వోటీ, రాయదుర్గం పోలీసులు సోదాలు నిర్వహించారు. మాదక ద్రవ్యాలను ప్రోత్సహించినందుకు కేవ్ పబ్‌ను సీజ్ చేశాం. ఈ కేసులో పబ్ మేనేజర్ శేఖర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నాం. ఐటీ సంస్థలు వారి సిబ్బందికి డ్రగ్స్ తీసుకోవద్దని అవగాహన కల్పించాలి. త్వరలో మిగిలిన పబ్‌లలో కూడా సోదాలు చేస్తాం. గతంలో కూడా ఈ పబ్‌లో ఇలాంటి తరహా పార్టీలు జరిగాయనే అనుమానాలు ఉన్నాయి. పబ్ యజమానులు నలుగురు పరారీలో ఉన్నారు. వారిని కూడా అదుపులోకి తీసుకొని విచారిస్తే మరింత సమాచారం వస్తుంది" అని డీసీపీ తెలిపారు.



## రైతు ఆత్మహత్య పై నిష్పాక్షికంగా

# విచారణ చేపడతాం

- బాధ్యులు ఎవరైనా కఠిన చర్యలు తప్పవు
- రైతు ప్రభాకర్ కుటుంబానికి న్యాయం చేస్తాం
- అన్ని విధాల ఆదుకుంటాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**ఖమ్మం, ప్రజానావ :** రైతు ప్రభాకర్ ఆత్మహత్య చాలా బాధాకరమని, ప్రభాకర్ మృతి పై నిష్పకపాతంగా విచారణ జరిపించి ఎంతటి వారిలో చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రభాకర్ కుటుంబానికి హామీ ఇచ్చారు. ఆదివారం ఖమ్మం జిల్లాలోని చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో ఇటీవల చేపల సొసైటీ, ఇరిగేషన్ కు సంబంధించి తన భూమి, వేసినటువంటి మెరకను తొలగించారని రైతు ప్రభాకర్ ఆత్మహత్యకు పాల్పడిన రైతు కుటుంబాన్ని ఆయన పరామర్శించి ఓదార్చారు. జరిగిన సంఘటన చాలా బాధాకరం అన్నారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాణం చాలా విలువైనది, మనం పుట్టింది బతకడానికి కానీ చావడానికి కాదని అన్నారు. ఎంత పెద్ద సమస్య ఉన్న ఎక్కడో ఒకచోట పరిష్కారం మార్గం ఉంటుందని, బతకడానికి ప్రయత్నం చేయాలి తప్ప ఎవరు ఇటువంటి ఆత్మహత్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ప్రభాకర్ ను ఆత్మహత్యకు పాల్పడేందుకు కారణమైన వ్యక్తులు ఎవరైనా సరే, ఎంతటీ వారైనా సరే నిష్పక్షపాతంగా విచారణ చేసి బాధ్యులైన వారి పైన చట్టపరంగా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించానని తెలిపారు. జరిగిన పొరపాటుకు ఎవరూ కారణమైన సరే ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు . ఎవరిని వదిలిపెట్టేది లేదు అన్నారు. బాధిత కుటుంబానికి తప్పనిసరిగా న్యాయం జరిగేటట్టుగా ఆత్మహత్యకు ప్రేరేపించిన వారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా రైతు ప్రభాకర్ భూమికి సంబంధించిన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం అన్నారు. చేపల సొసైటీ, ఇరిగేషన్, రెవెన్యూ వారితో మాట్లాడి సమస్య ఏంటో తెలుసుకొని శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ ను ఆదేశించానన్నారు. ప్రభాకర్ పిల్లలు బాగా చదువుకోవాలని, వారు చదువుకునేంతవరకు, పిల్లలు చదువుకోవడానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానన్నారు. పలు సమస్యలకు సంబంధించి కుటుంబ సభ్యులు తన దృష్టికి తీసుకువచ్చారని, వాటిని పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.



## సమిష్టిగా డ్రగ్స్ వినియోగం

# అరికట్టడానికి కృషి చేద్దాం



### తాండూర్ సీఐ కుమారస్వామి

**తాండూర్ ప్రజానావ :** డ్రగ్స్ వినియోగం అరికట్టడానికి మండల ప్రజా ప్రతినిధుల సహకారం అవసరం ఎంతైనా ఉందని తాండూర్ సీఐ కె కుమారస్వామి అన్నారు. శనివారం రాత్రి తాండూర్ సర్కిల్ కార్యాలయంలో తాండూరు మండల ప్రజా ప్రతినిధులకు , నాయకులకు డ్రగ్స్ వినియోగం అరికట్టడానికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం అరికట్టడం ఒక పోలీసు శాఖ వారితోనే కాదని ప్రజల సహకారం, ప్రజాప్రతినిధుల సహకారం ఎంతైనా అవసరం ఉందన్నారు. గంజాయి మత్తుమందులు,డ్రగ్స్ వినియోగంతో యువత జీవితం నాశనమవుతుందని, వీటిని అరికట్టినప్పుడే సమాజం, గ్రామాలు, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులకు ప్రజలతో నిత్యం సంబంధాలు ఉంటాయని గంజాయి, మత్తుమందులు యువకులు వాడినట్లు అయితే వారి కుటుంబ సభ్యులకు తెలిపి అరికట్టవచ్చని లేకపోతే పోలీసు అధికారులకు సమాచారం తెలిపినను అలాంటి యువకులకు పోలీసు అధికారులు కౌన్సిలింగ్ ఇచ్చి డ్రగ్స్ వినియోగం అరికట్టడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. డ్రగ్స్, గంజాయి మత్తు మందులు ఎవరైనా అమ్మినట్లయితే పోలీసు అధికారులకు సమాచారం అందించాలని వారి సమాచారాన్ని పోలీసులు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అందరికీ అందుబాటులో వైద్య సేవలు

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- పీహెచ్‌సి నిర్మాణానికి శంకుస్థాపన

**చందుర్తి ప్రజానావ :** జిల్లా ప్రజలందరికీ అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.143 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం విప్ మాట్లాడారు. ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నదనీ తెలిపారు. ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీ.ఎం.హెచ్.ఓ సుమన్ మోహన్ రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## గోవిందరాజుల స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

**చందుర్తి ప్రజానావ :** చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజుల స్వామి వారిని ఆదివారం ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కుటుంబసభ్యులతో కలసి దర్శించుకున్నారు.. ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ కు ఘనస్వాగతం పలికారు.. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు...గోవింద రాజుల స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నారు...

## సింగరేణిని బొందపెట్టేందుకే

# కిషన్‌రెడ్డి బొగ్గు మంత్రిత్వశాఖ

- ప్రైవేటుపరం చేసేందు దుర్మార్గమైన ఆలోచన
- కొత్త పద్ధతికి కిషన్‌రెడ్డి శ్రీకారం
- తెలంగాణ ప్రయోజనాలను కాపాడిన నేత కేసీఆర్
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**పెద్దపల్లి, ప్రజానావ :** వందేళ్లకుపైగా చరిత్ర ఉన్న సింగరేణిని బొంద పెట్టేందుకు కిషన్‌రెడ్డికి బొగ్గు మంత్రిత్వశాఖ పదవిని ప్రధాని మోదీ ఇచ్చారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. పెద్దపల్లిలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో బొగ్గు గనుల వేలాన్ని అడ్డుకున్నారని తెలిపారు. స్వయంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వేలం కార్యక్రమంలో పాల్గొనబోతున్నారన్నారు. సింగరేణి విద్యుత్ సంస్థలు నష్టాల్లో ఉన్నాయని నమ్మించేందుకు రేవంత్‌రెడ్డి సర్కారు విఫల ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. తెలంగాణ కొంగుబంగారం సింగరేణి సంస్థ అని, అది కేవలం ఒక కంపెనీ కాదని తెలంగాణ ఆర్థిక సామాజిక జీవనాడి అన్నారు. దక్షిణ భారతానికే వెలుగురేఖ అన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఆరుజిల్లాల్లో విస్తరించి ఉన్న సంస్థ సింగరేణి అన్నారు. లక్షలాది మంది గ్రామీణ నిరుపేదలకు జీవితాన్ని ఇచ్చిన సంస్థ అన్నారు.

### ప్రైవేటుపరం చేసేందు దుర్మార్గమైన ఆలోచన

అనేక పరిశ్రమలకు ఈ రాష్ట్రాభివృద్ధికి తోడ్పడ్డ సంస్థ సింగరేణి అన్నారు. 133 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ సంస్థలో లక్షలాది మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రముఖంగా నిలిచిన సంస్థ సింగరేణి అన్నారు. అంతేకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో నిర్వహిస్తూ ఒకనాడు తీవ్రమైన నష్టాల్లో ఉన్నటువంటి కార్మికులు, యాజమాన్యం సమష్టి కృషితో అనేక సంవత్సరాలుగా లాభాలను ఆర్జించిన సంస్థ సింగరేణి అన్నారు. గత సంవత్సరంలో కూడా 32శాతం లాభాల వాటాను శ్రామికులకు అందించిన సంస్థ సింగరేణి అని స్పష్టం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థ అయినప్పటికీ సింగరేణి సంస్థ లాభాలు ఆర్జిస్తున్నప్పటికీ కూడా ప్రైవేటుపరం చేయాల్సి దుర్మార్గమైన ఆలోచన కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. ఇది తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి గొడ్డలిపెట్టు లాంటిదన్నారు. ఎప్పుడైనా నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు ఇవ్వడం, వేలం వేయడం చేస్తామన్నారు.

### తెలంగాణ ప్రయోజనాలను కాపాడిన నేత కేసీఆర్

ఇక్కడ లాభాల్లో ఉన్న సింగరేణి సంస్థలను ప్రైవేటు పరం చేయడం దారుణమన్నారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో ఉన్న బొగ్గు గనులను ఆయా ప్రభుత్వాల విన్నపం మేరకు ఆ రాష్ట్రాలకే వదిలి వేయడం జరుగుతుందని.. ఒడిశా, తమిళనాడు గుజరాత్, మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల్లో లాభాల బాటలో నడుస్తున్న సింగరేణి కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసమే వదిలివేయాలన్నారు. గతంలో నుంచి కోరడం జరుగుతుందని.. తొమ్మిది సంవత్సరాల కాలంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్ని ఒత్తిళ్లు వచ్చిన ఏ ఒక్క బొగ్గు గనిని కూడా ప్రైవేట్ పరం కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడిన నాయకుడు కేసీఆర్ అన్నారు. మెడపై కత్తిపెట్టినా వేలం జరగకుండా అడ్డుకున్నదని.. సింగరేణి బలపడితే కార్మికులు బలపడతారన్నారు. సింగరేణి బలపడితే రాష్ట్రం బలపడుతుందన్నారు. అయినప్పటికీ మన ప్రధాని నరేంద్ర మోదీ నిన్నగాక మొన్న బాధ్యతలు తీసుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

### కొత్త పద్ధతికి కిషన్‌రెడ్డి శ్రీకారం

దేశంలో ఉన్న అనేక గనులతో పాటు సింగరేణి బొగ్గు గనులను కూడా వేలం వేయడానికి నిర్ణయం తీసుకోవడం దురదృష్టకరమన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్వయంగా హైదరాబాద్‌లో బొగ్గు గనుల వేలం పెట్టి దుర్మార్గమైన కొత్త పద్ధతికి శ్రీకారం చుడుతున్నారన్నారు. వేలంపాట ద్వారా గనులు కేటాయించవద్దంటూ 8 డిసెంబర్ 2021న కేంద్రానికి కేసీఆర్ లేఖ రాశారని తెలిపారు. ప్రభుత్వ సంస్థ అయిన రాష్ట్రానికి 51శాతం, కేంద్రానికి 49 శాతం వాటా ఉందని చెప్పారు. వందేళ్లకుపైగా చరిత్ర ఉన్న సింగరేణిని బొంద పెట్టడానికే కిషన్ రెడ్డికి బొగ్గు శాఖ మంత్రి పదవి ఇచ్చినట్టున్నడు మోదీ అంటూ విమర్శించారు. రేపు జరిగే 90 బొగ్గు బావుల వేలంలో సింగరేణి సంబంధించిన శ్రావణపల్లి కూల్ బ్లాక్ కూడా ఉందని.. ఇది కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఇదంతా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా చేస్తున్న కుట్ర అని విమర్శించారు. రాష్ట్రం నుంచి ఒకరు కేంద్రమంత్రి అయితే మనకు ఏదైనా ప్రాజెక్టు రావాలని.. ఉన్నది అమ్మే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.



# ఆషాఢం బోనాల సందడి







## టాలీవుడ్‌లో హీరోయిన్ల మధ్య

# ఆసక్తికర పోరు





ఎంతసేపు టాప్ హీరోయిన్ల గురించి మాత్రమే మాట్లాడుకోవడం కాదు.. మేం కూడా ఉన్నాం.. మమ్మల్ని గుర్తించండి.. మా గురించి కూడా చెప్పంటి అంటున్నారు మీడియం రేంజ్ హీరోయిన్లు. టైర్ 2లో టాప్ ప్లేస్ కోసం వాళ్లు పెద్ద యుద్ధమే చేస్తున్నారు. ఒకరో ఇద్దరో కాదు.. టైమ్ వస్తే టాప్ గేర్ వెళ్లడానికి అరడజన్ మంది బ్యూటీస్ పోటీ పడుతున్నారు. మరి వాళ్లెవరు..? ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్ల హవానే కాదు.. వాళ్ల తర్వాత ఉండే ముద్దుగుమ్మలు కూడా బాగానే ప్రభావం చూపిస్తుంటారు. ఎంతసేపు టాప్ హీరోయిన్ల గురించి మాత్రమే మాట్లాడుకోవడం కాదు.. మేం కూడా ఉన్నాం.. మమ్మల్ని గుర్తించండి.. మా గురించి కూడా చెప్పంటి అంటున్నారు మీడియం రేంజ్ హీరోయిన్లు. టైర్ 2లో టాప్ ప్లేస్ కోసం వాళ్లు పెద్ద యుద్ధమే చేస్తున్నారు. ఒకరో ఇద్దరో కాదు.. టైమ్ వస్తే టాప్ గేర్ వెళ్లడానికి అరడజన్ మంది బ్యూటీస్ పోటీ పడుతున్నారు. మరి వాళ్లెవరు..? ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్ల హవానే కాదు.. వాళ్ల తర్వాత ఉండే ముద్దుగుమ్మలు కూడా బాగానే ప్రభావం చూపిస్తుంటారు.





మీడియం బడ్జెట్ లకు వీళ్లే ఆధారం. ఈ లిస్టులో అందరికంటే ముందు దూసుకుపోతున్నారు మీనాక్షి చౌదరి. వరస లతో టాప్ రేస్‌లోకి వచ్చేయాలని చూస్తున్నారు మీనాక్షి. వెంకటేష్, అనిల్ రావిపూడి లో ఈమె ఓ హీరోయిన్.

నభా నటేష్ కూడా చాలా రోజుల తర్వాత మళ్లీ బిజీ అయ్యారు. అప్పుడెప్పుడో యాక్సిడెంట్‌కు ముందు వరస లు చేసిన ఈ బ్యూటీ.. కాస్త గ్యాప్ తీసుకుని మళ్లీ ప్రాజెక్ట్స్ సైన్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రియదర్శితో డార్లింగ్.. నిఖిల్‌తో స్వయంభు ల్లో నటిస్తూ టైర్ 2లో టాప్ ప్లేస్ కోసం చూస్తున్నారు.

డిజే టిల్లు ఫేమ్ నేహా శెట్టికి కూడా వరస అవకాశాలు వస్తూనే ఉన్నాయి. గతేడాది బెదురులంక, రూల్స్ రంజన్ లాంటి లు చేసారు. మొన్నటికి మొన్న గ్యాంగ్స్ ఆఫ్ గోదావరిలోనూ నటించారు. అయితే కెరీర్‌ను డిసైడ్ చేసే హిట్ కోసం ఇంకా ఎదురు చూస్తూనే ఉన్నారు నేహా శెట్టి. ప్రస్తుతానికి తెలుగులో నేహాకు అవకాశాలు రావట్లేదు.

తెలుగు ఇండస్ట్రీలో టైర్ 2లో టాప్ ప్లేస్ కోసం పాకులాడుతున్న మరో బ్యూటీ సాయి మంజ్రేకర్. సల్మాన్ ఖాన్ దబంగ్ 3తో పరిచయ-ఎమైన ఈ బ్యూటీ.. మేజర్, గని, స్కంద లాంటి లు చేసారు. కానీ కోరుకున్న గుర్తింపైతే రాలేదు. తాజాగా నిఖిల్ ది ఇండియా హౌజ్‌లో హీరోయిన్‌గా ఎంపికయ్యారు సాయి మంజ్రేకర్. మరోవైపు భాగ్య శ్రీ బోర్సే పేరు కూడా టాలీవుడ్‌లో బానే వినిపిస్తుంది.

## లంగా ఓణీలో 'బలగం' బ్యూటీ..



'గంగోత్రి' తో బాలనటిగా ఇండస్ట్రీకి పరిచయమైంది కొత్త గూడెంకు చెందిన కావ్య కళ్యాణ్ రామ్. ఆ లో 'వల్లంగి పిట్ట' అంటూ తెలుగు ఆడియెన్స్ ను బాగా ఆకట్టుకుంది. ఆ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని బలగం తో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. గంగోత్రి' తో బాలనటిగా ఇండస్ట్రీకి పరిచయమైంది కొత్త గూడెంకు చెందిన కావ్య కళ్యాణ్ రామ్. ఆ లో 'వల్లంగి పిట్ట' అంటూ తెలుగు ఆడియెన్స్ ను బాగా ఆకట్టుకుంది. ఆ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని బలగం తో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. బలగం లో కావ్య నటనకు అందరూ ఫిదా అయ్యారు. ఆ తర్వాత ఉ స్తాద్, మసూద ల్లోనూ నటించిందీ అందాల తార. లతో పాటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటోంది కావ్య. తన లేటెస్ట్ ఫొటోలు, వీడియోలను అందులో షేర చేస్తూ ఫాలోవర్లను మాయ చేస్తోంది. ఎక్కువగా మోడ్రన్ డ్రెస్ లో కనిపించే ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు ట్రెడిషనల్ లుక్‌లో దర్శనమిచ్చింది. లంగా ఓణి కట్టుకొని ఫొటోలకు పోజులిచ్చింది. అలా కావ్య కల్యాణ్ రామ్ షేర్ చేసిన ఫొటోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి.

## 3 గంటల 4 నిమిషాల.!



ఈ రోజుల్లో ఆడియన్స్‌ను ఎంత త్వరగా థియేటర్ నుంచి పంపిస్తే అంత బెటర్ అని ఫీల్ అవుతున్నారు దర్శకులు. అందుకే కుదిర్తే 2 గంటలు.. లేదంటే రెండున్నర గంటల్లోపే లు తీస్తున్నారు. కానీ ఇప్పటికీ కొందరు దర్శకులు మాత్రం మూడు గంటల బొమ్మ చూపిస్తున్నారు. తాజాగా మరో సైతం ఏకంగా 3 గంటల 4 నిమిషాల నిడివితో వచ్చేస్తుంది. ఈ రోజుల్లో 2 గంటల చూడటమే గగనంగా మారిపోయింది. ఈ రోజుల్లో ఆడియన్స్‌ను ఎంత త్వరగా థియేటర్ నుంచి పంపిస్తే అంత బెటర్ అని ఫీల్ అవుతున్నారు దర్శకులు. అందుకే కుదిర్తే 2 గంటలు.. లేదంటే రెండున్నర గంటల్లోపే లు తీస్తున్నారు. కానీ ఇప్పటికీ కొందరు దర్శకులు మాత్రం మూడు గంటల బొమ్మ చూపిస్తున్నారు. తాజాగా మరో సైతం ఏకంగా 3 గంటల 4 నిమిషాల నిడివితో వచ్చేస్తుంది. ఈ రోజుల్లో 2 గంటల చూడటమే గగనంగా మారిపోయింది. అలాంటిది మూడు గంటల అంటే మాటలు కాదు. కానీ కంటెంట్ కరెక్టుగా ఉంటే ఎంతసేపైనా చూస్తారని చెప్పడానికి కల్కి, యానిమల్ లాంటి హిట్ లు కారణం. బాక్సాఫీస్ బెండు తీస్తున్న కల్కి రన్ టైమ్ 3 గంటలు.. అలాగే యానిమల్ కూడా 3 గంటలకు పైగానే ఉంటుంది. కంటెంట్‌తో ఆడియన్స్‌ను కూర్చోబెట్టగలిగితే రన్ టైమ్ అసలు మ్యాటరే కాదంటున్నారు దర్శక నిర్మాతలు. తాజాగా శంకర్ కూడా ఇదే చేస్తున్నారు. ఈయన తెరకెక్కిస్తున్న భారతీయుడు 2 జులై 12న విడుదల కానుంది. ఈ చిత్ర సెన్సార్ పూర్తైందిప్పుడు. ఏకంగా 3 గంటల 4 నిమిషాల రన్ టైమ్‌తో వస్తున్నాడు రెండో భారతీయుడు. 1996లో వచ్చిన భారతీ-యుడు కు సీక్వెల్ ఇది. అప్పట్లో ఆ కూడా 3 గంటల 5 నిమిషాల నిడివితో వచ్చింది. లంచం నేపథ్యంలో శంకర్ తెరకెక్కించిన ఈ చిత్రం ఇప్పుడు చూసినా కొత్తగానే ఉంటుంది. సీక్వెల్ కూడా 3 గంటలకు పైగానే నిడివితో వస్తుంది. ఎక్కడా బోర్ కొట్టకుండా వన్స్ మోర్ అనేలాగే ఈ ఉంటుందని హామీ ఇస్తున్నారు శంకర్. 300 కోట్లతో భారతీయుడు 2 ను తెరకెక్కిస్తున్నారు శంకర్. దీనికి పార్ట్ 3 కూడా ఉంది. నిజానికి భారతీ-యుడు 3 కథ నచ్చి.. 2 చేస్తానంటున్నారు కమల్ హాసన్. అయితే ఎన్ని కబుర్లు చెప్పినా.. కట్టి పడేసే స్క్రీన్ ప్లే ఉంటే గానీ భారతీయుడు 2

www.prajanaava.in
హైదరాబాద్
సోమవారం, జులై 8, 2024
ప్రజానావ






# శతకొట్టిన అభిషేక్

## అదరగొట్టిన పేసర్లు..

### జింబాబ్వే చిత్తు.. సిరీస్ సమం

### రెండో టీ20లో భారత్ ఘన విజయం

హరారె: జింబాబ్వేతో అయిదు టీ20ల సిరీస్‌లో మొదటి మ్యాచ్‌లో ఓటమిపాలైన టీమ్‌ఇండియా.. రెండో టీ20లో అదరగొట్టింది. హరారె వేదికగా జరిగిన మ్యాచ్‌లో భారత్ 100 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 234 పరుగుల భారీ స్కోరు సాధించింది. అభిషేక్ శర్మ (100బీ 47 బంతుల్లో 7 ఫోర్లు, 8 సిక్స్‌లు) తన రెండో అంతర్జాతీయ టీ20లోనే సెంచరీ బాదాడు. రుతురాజ్ గైక్వాడ్ (77లిబీ 47 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ శతకంతో మెరిశాడు. 235 పరుగుల లక్ష్యఛేదనలో జింబాబ్వే చతికిలపడింది. భారత బౌలర్ల ధాటికి 18.4 ఓవర్లలో 134 పరుగులకే ఆలౌటైంది. ఓపెనర్ మద్వీర (43) టాప్ స్కోరర్. బ్రియాన్ బెనెట్ (26బీ 9 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు) దూకుడుగా ఆడినా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. జాంగ్వి (33), జోనాథన్ క్యాంప్‌బెల్ (10) పరుగులు చేశారు. ఇన్నోసెంట్ కైయా (4), సికిందర్ రజా (4) సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. క్లైవ్ మండాడే (0), డియోన్ మేయర్స్ (0) పరుగుల ఖాతా తెరవలేదు. భారత బౌలర్లలో అవేశ్ ఖాన్ (3/15), రవి బిష్ణోయ్ (2/11), ముకేశ్ కుమార్ (3/37) జింబాబ్వేను కట్టడి చేశారు. వాషింగ్టన్ సుందర్ ఒక వికెట్ పడగొట్టాడు.





### అదరగొట్టిన అభిషేక్, రుతురాజ్

అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. శుభ్‌మన్ గిల్ (2)ని ముజరబాని పెవిలియన్‌కు పంపాడు. తర్వాత అభిషేక్ శర్మ, రుతురాజ్ జోడీ మరో వికెట్ పడకుండా నిలకడగా ఆడింది. 8 ఓవర్లకు 49/1 స్కోరుతో నిలిచిన భారత్.. 180 స్కోరు చేయడం కూడా కష్టంగా కనిపించింది. తర్వాత సెంచరీ హీరో అభిషేక్ శర్మ తొలుత నెమ్మదిగా ఆడాడు. ఒక దశలో 30 బంతుల్లో 41 పరుగులతో ఉన్న అతడు తర్వాత గేర్లు మార్చి ఆడాడు. డియోన్ మేయర్స్ బౌలింగ్‌లో వరుసగా 4, 6, 4, 6, 4 బాదేశాడు. రజా వేసిన 13 ఓవర్‌లో వరుసగా రెండు సిక్స్‌లు రాబట్టాడు అభిషేక్.

మసకద్జ వేసిన తర్వాతి ఓవర్‌లో అభిషేక్ హ్యాట్రిక్ సిక్స్‌లు బాది తన రెండో అంతర్జాతీయ టీ20లోనే సెంచరీ అందుకున్నాడు. కానీ, తర్వాతి బంతికే మేయర్స్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. 38 బంతుల్లో అర్ధ శతకం అందుకున్న రుతురాజ్.. తర్వాత దూకుడు పెంచాడు. చటార బౌలింగ్‌లో వరుసగా 4, 6, 4, 4 రాబట్టాడు. చివర్లో రింకు సింగ్ (48లిబీ 22 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్‌లు) తనదైన శైలిలో సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. దీంతో టీమ్‌ఇండియా భారీ స్కోరు సాధించింది. భారత్ చివరి 10 ఓవర్లలో 160 పరుగులు రాబట్టడం విశేషం.



# బాగా ఆడుతున్నా పక్కనపెట్టారు..

### ఇషాన్ కిషన్ సంచలన వ్యాఖ్యలు

**స్పోర్ట్స్ :** దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉన్న కారణంతో టీమ్ ఇండియా యువ క్రికెటర్ ఇషాన్ కిషన్‌ను బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి తప్పించిన విషయం తెలిసిందే. క్రమంగా జట్టుకు కూడా దూరమయ్యాడు. గతేడాది నవంబర్‌లో ఆస్ట్రేలియాపై చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. ఇంటర్నేషనల్ కెరీర్‌కు విశ్రాంతినివ్వడంపై తాజాగా ఇషాన్ కిషన్ ఓ ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశాడు. పరుగులు చేస్తున్నప్పటికీ తనను బెంచ్‌కే పరిమితం చేశారని వ్యాఖ్యానించాడు. ఇది క్రీడలో సహజమే అయినప్పటికీ ఏదో తప్పు జరుగుతుందని అనిపించిందని, అందుకే విరామం తీసుకోవాలనుకున్నట్టు చెప్పాడు. ట్రావెలింగ్ అలసట కూడా ఓ కారణమన్నాడు. అయితే, తనను తన కుటుంబం, కొంతమంది సన్నిహితులు తప్ప ఎవరూ అర్థం చేసుకోవాలని ఆవేదన చెందాడు. ‘తిరిగి రావాలంటే దేశవాళీ క్రికెట్‌లో ఆడాలనే నిబంధన ఉంది. నన్ను దేశవాళీ ఆడమనడం సమంజసంగా అనిపించలేదు. నేను క్రికెట్ ఆడే పరిస్థితులు లేకనే అంతర్జాతీయ క్రికెట్‌కు విరామం తీసుకున్నా. అలాంటప్పుడు నన్ను దేశవాళీ ఆడమనడం సరైందేనా?. క్రికెట్ ఆడే పరిస్థితే ఉంటే బ్రేక్ ఎందుకు తీసుకుంటాను. జాతీయ జట్టుకే ఆడేవాడిని.’ అని చెప్పుకొచ్చాడు. గతంలో ఏం జరిగిందనే దాని గురించి తాను బాధపడటం లేదని, రాబోయే టోర్నీల కోసం ఫిట్‌గా ఉండటంపైనే దృష్టిపెట్టినట్టు చెప్పాడు. దేశవాళీ సీజన్ కోసం ఎదురుచూస్తున్నానని, జారండ్ తరపున ఆడతానని తెలిపాడు. వినూత్న షాట్లు, వికెట్ కీపింగ్‌ను మెరుగుపర్చుకోవడంపై పని చేస్తున్నట్టు చెప్పాడు.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657